

జానపద కళా రూపాల పునరుద్ధరణకు,
గ్రంథాలయాల వ్యాప్తికి కృషి చేశాడు.
- దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 35 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 21-03-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## జనసేన పార్టీ సిద్దాంతాలను అనుసరించి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం, "జీరో బడ్జెట్ పాలిటిక్స్" ద్వారా సమాజంలో మార్పు కోసం ప్రయత్నించి, ప్రత్యర్థుల బెదిరింపులకు తలొగ్గక పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు.

- జనస్వరం న్యూస్

## పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీ 7 డివిజన్లు, 18 వార్డులు విజయకేతనం.

| | | | |
|---|---|---|---|
| **కార్పోరేషన్** | | నర్సీపట్నం | - 1 |
| గ్రేటర్ విశాఖ | - 3 | రామచంద్రపురం | - 1 |
| గుంటూరు | - 2 | పెద్దాపురం | - 1 |
| మచిలీపట్నం | - 1 | జంగారెడ్డిగూడెం | - 1 |
| ఒంగోలు | - 1 | పెడన | - 1 |
| **మున్సిపాలిటీ** | | నందిగామ | - 1 |
| అమలాపురం | - 6 | సత్తెనపల్లి | - 1 |
| నరసాపురం | - 4 | మైదుకూరు | - 1 |

## విశాఖ ఉక్కు అంశంపై అసెంబ్లీ తీర్మానం చేయాలి



న్యూస్ ( జనస్వరం ) : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ విషయంలో వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి... ఇందుకోసమే ప్రత్యేకంగా శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలి అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆందోళనల మధ్య సైతం వైసీపీ కార్పోరేషన్ గెలుచుకుంది... 22 మంది ఎంపీలు, 151 మంది ఎమ్మెల్యేలతోపాటు నగర పాలక సంస్థను సైతం కైవశం చేసుకున్న వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని మరింత బాధ్యతతో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. గురువారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు వీడియో సందేశం ద్వారా విశాఖ ఉక్కు అంశంతోపాటు, మున్సిపల్ ఎన్నికల ఫలితాల గురించి తెలిపారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాం. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడండి. అక్కడ జరుగుతున్న ఆందోళనలు, ఉక్కు పరిశ్రమ నిర్వాసిత రైతుల ఇబ్బందులను రాష్ట్ర ప్రజలకు తెలియచేయండి. మా వంతు సహకారం మేము అందిస్తాం. కార్మికులకు అండగా నిలబడాల్సిన అవసరం వైసీపీ ప్రభుత్వం మీద ఉంది. పాదయాత్రలు చేసి, పత్రిక ప్రకటనలకు పరిమితం అయితే సరిపోదు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలని భావిస్తే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. మీరు అలా చేసిన రోజున మావంతు సహకారం మేము అందిస్తాం.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం భావోద్వేగాలతో కూడుకున్నది. ఇక్కడ ప్రజలకు అన్యాయం జరుగుతోంది. 8 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు ఈ రోజుకీ పరిహారం అందలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రైతులకు రావాల్సిన పరిహారం కోసం, కార్మికులకు అండగా నిలబడేందుకు మా వంతు కృషి మేము చేస్తున్నాం. ( మిగతా 5 లో )

## నెల్లూరు సిటీలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రోజున పార్టీలోకి భారీగా చేరికలు



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు సిటీ ఉస్మాన్ సాహెబ్ పేట పుట్ట వీధిలో నాయకులు శ్రీనివాసులు ముదిరాజ్ తో పాటు నెల్లూరు సిటీ 10వ డివిజన్ కు చెందిన 50 మంది యువకులు నూతనంగా పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలకు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యకర్తలు ప్రతిన బూనారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ బలమైన శక్తిగా మారుతుందంటున్న దానికి ఇటీవల వెలువడిన పంచాయతీల ఎన్నికలు, తాజాగా మునిసిపల్ ఎన్నికలే నిదర్శనం అని అన్నారు. ( మిగతా 3లో )

## తల్లిని కోల్పోయిన ఇద్దరి చిన్నారులకు అండగా జనసేన పార్టీ తరుపున రూ. 67,500 ఆర్థిక సహాయం



విజయనగరం ( జనస్వరం ) : బలిజిపేట మండలం, మిర్తివలస గ్రామానికి చెందిన గుడుపూరు పోలమ్మ (పసి వయసులోనే, తల్లిని కోల్పోయిన) ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు కోసం జనసేన పార్టీ ద్వారా వారికి అండగా 67,500 రూపాయలు అందించారు. భవిష్యత్తులో వారి చదువుకు అవసరం అయ్యే ఖర్చును కూడా అవసరమైతే సాయం అందిస్తాం అని జనసేన పార్టీ తరపున శ్రీ బాబు పాలూరి గారు హామీ ఇవ్వడం జరిగింది. ఏ అవసరం వచ్చినా మేము అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఎక్కడ కష్టం ఉంది అంటే అక్కడ జనసేన ముందుండి సహాయం చేస్తుందని అని అన్నారు. జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జనసేవ కార్యక్రమం ద్వారా మంచి పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాబు పాలూరు, పోలినాయుడు, గణపర్తి రమేష్, మండల జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ స్వలాభం పక్కనపెట్టి మా సౌకర్యాల కోసం ఆలోచించండి : శ్రీకాకుళం జనసేన భగత్ స్టూడెంట్స్




ఎచ్చర్ల ( జనస్వరం ) : అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్పూర్తితో మరియు రాష్ట్ర BSU కన్వీనర్ డా.సందీప్ పంచకర్ల గారు మరియు శ్రీ వినీల్ దత్త్ గారు సూచన మేరకు శ్రీకాకుళం జిల్లా భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు మార్గం మట్టి రోడ్డు కావడం కళాశాలకు వెళ్లే ఉపాధ్యాయులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని శ్రీకాకుళం జిల్లా భగత్ సింగ్ యూనియన్ లీడర్ నిఖిల్ కాకర్ల బాబాజీ, సమస్యకు మద్దతుగా విద్యార్థుల సంతకాలు సేకరించి ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్. డి. ఓ. శ్రీమతి ఎమ్.పావని గారికి వినతిపత్రం అందించారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నివాస్ గారి దృష్టికి ఈ సమస్య తీసుకుని వెళ్లడం జరిగింది. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించని సమక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని భగత్ సింగ్ విద్యార్థి విభాగం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం, ప్రతికా, శ్రావణి, సాయి, రాజు, జయప్రకాశ్, ఉపేంద్ర, BSU స్టూడెంట్స్, తదితరువులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# తెలుగు సాహితీ మూర్తుల పట్ల నిరాదరణ తగునా?

**- సున్నపురాళ్ళ షణ్ముఖ**

“photos not only remember when you touch them it’s have history and culture.” అన్నది ఆర్యోక్తి. విదేశీ పాలనలో దేశం ఎన్నో ఆటుపోట్లకు గురైంది. ఉదయం పూట మనిషి నీడంత నష్టం జరిగితే, మధ్యాహ్నం ఎండంత దేశానికి మంచి కూడా జరిగింది. అందులో ముఖ్యంగా శాస్త్రీయత దృష్టిని అలవర్చిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే మన విద్యలో పెను మార్పులు తీసుకొచ్చారు. సైన్స్ ప్రవేశపెట్టడం, సాంకేతికతని వినియోగించడం, చరిత్ర - సంస్కృతి వంటి వాటిలో పరిశోధనలు చేయడం వారి ద్వారానే మనం నేర్చుకున్నాం. వాస్తవానికి మనకు చరిత్రపై ఆంగ్లేయులు వచ్చాకే స్పృహ కలిగింది. ఉదాహరణకు కొన్ని వందల సంవత్సరాల క్రితం బ్రతికిన మేధావులు రచయితల వస్తువులను విదేశీయులు ఇప్పటికీ ప్రదర్శనశాలగా ప్రజలకు అందిస్తున్నారు కానీ మనం వందేళ్ల కింద బతికిన వ్యక్తుల సమాచారాన్ని మౌఖికంగా కూడా సేకరించుకోలేక పోతున్నాం. విదేశీయుల ఆలోచనలతో తాదాత్మ్యం చెందిన రాజారామ్ మోహన్ రాయ్, గురజాడ, కందుకూరి వంటి కొంతమంది మేధావులు వారినుంచి నేర్చుకోవాల్సినది ఎంతో ఉందని గుర్తించి అటువైపు అడుగులు వేశారు. తద్వారా దేశం గొప్ప మార్పులకు ద్వారం తెరుచుకోబడ్డది. అప్పటివరకూ కేవలం భగవంతునికి మాత్రమే విగ్రహాలు ఉంటున్న సమాజంలో మహనీయులకు సైతం విగ్రహాలు ఆవిష్కరింప చేసే స్థాయికి ఎదిగాం. వారిబాటలోనే విగ్రహాలతో పాటు వారు చేసే కృషిని, సిద్ధాంతాలని సమాజ అభివృద్ధికి వాడుకోవడానికి ప్రయత్నించాం. అటువంటి తరుణంలో తమ జీవిత కాలాన్నంత కావ్యంగా మలచి ఆలోచనలే అక్షరాలుగా చేసి ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి కంకణం కట్టుకున్న రచయితల ముఖచిత్రాలు సేకరించాలని” ఓ ఇద్దరు బడి పంతుల దంపతులకు కలగడం ఆశ్చర్యం”. అభినందనీయం. అందులోనూ ప్రభుత్వ తెలుగు అధ్యాపకులు కావడం మరింత ముదావహం. వారే సున్నపురాళ్ళ శ్రీవాసులు, వజ్రాల యశోద.




**నేపథ్యం :** కరువు సీమలో కరువు కరాళ నృత్యం చేసే రాయలసీమలోని అనంతపురం జిల్లాకు చెందిన కదిరి ప్రాంతం వీరి స్వస్థలం. దంపతులిద్దరిది గ్రామీణ నేపథ్యం కావడంతో బాల్యదశలోనే హరికథలు, జానపద పాటలు, పెద్దలు చెప్పే సామెతలు, జాతీయాలు ఇరువురి జీవితాలపై చెరగని ముద్ర వేస్తూ వచ్చాయి. సున్నపురాళ్ళ శ్రీనివాసులు పాఠశాల దశలో నుంచే తెలుగుపై మక్కువ పెంచుకున్నారు. అది వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్నాతకోత్తర తెలుగు(ఎం.ఏ)



అభ్యసించే స్థాయికి నడిపింది. అక్కడ బహుముఖ ప్రజ్ఞావంతులైన ఆచార్యుల సాంగత్యంతో భాషకు ఏదైనాచేయాలన్న తపన నిండుగా ఉండేది. ఉన్నత విద్య అనంతరం తెలుగు భాషోపాధ్యాయుడిగా జీవితాన్ని ఆరంభించాడు. వజ్రాల యశోదతో వివాహం జరిగిన తర్వాత భార్యని సైతం తెలుగుభాష వైపు నడిపించారు. ఆమె సైన్స్ విద్యార్థి అయినా తను సాంగత్యంతో తెలుగు భాషపై మక్కువ పెంచి తెలుగు ఉపాధ్యాయురాల్ని చేశారు.

**బీజం ఎక్కడ పడ్డది ? :** దంపతులిద్దరూ వృత్తిని దైవంగా భావించే ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించారు. చిత్తశుద్ధితోనే పాఠాలు బోధిస్తూ ఉన్నా ఎక్కడో ఏదో వృత్తికి న్యాయం చేస్తూ లేమన్న భావన కలుగుతుండేది. నేటి విద్యాబోధనలో కాలానికి తగ్గ మార్పులు అవసరాలు గుర్తించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందులో భాగంగానే రచయితల ముఖ చిత్రాలను చూపిస్తూ పాఠం చెబితే పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిలషించారు. మొదటిగా తెలుగు వాచకంలో పాఠ్యాంశాలుగా ఉంచిన రచయితల చిత్రాలనే సేకరించాలనుకున్నారు. కానీ ఆ ఆలోచన కాస్త ఆశయంగా మారి వారి చేత బృహత్కార్యానికి నాంది పలికింది.

**ప్రయత్నం ... ప్రయాణాలు :** తెలుగు సాహితీ మూర్తుల ముఖచిత్రాలు స్వీకరించాలన్న ఆశయం అయితే బాగుంది కానీ ఎలా ? ఎక్కడ ప్రారంభించాలో? ఎంత దూరం వెళుతుందో ? అన్న సంఘర్షణ ఉండేది. అడుగు తీసి అడుగు వేస్తూ ఉంటే గమ్యం వైపు స్పష్టత వస్తుందన్న ఆత్మ విశ్వాసంతో ఒక్కొక్కరి జీవిత విశేషాలు సేకరించడం మొదలు పెట్టారు. మొదటిగా రావూరి భరద్వాజ గారి ఇంటి నుంచి మొదలుపెట్టి రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల్లో బతికిన తెలుగు రచయితలకు సంబంధించిన జీవిత విశేషాలు ముఖ చిత్రాలతో పాటు తల్లిదండ్రుల పేర్లను కూడా సేకరించడం ప్రధాన భూమికగా పెట్టుకున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా ఒక్కో జిల్లాని, ప్రాంతాన్ని లక్ష్యాన్ని, ప్రణాళికబద్ధం చేసుకుంటూ ముందుకు నడిచారు. ఆరంభంలో ఇతరుల సహకారం ఆశించినంత లేకపోయినా వీళ్ళ నిస్వార్ధ సేవను గుర్తించి ఎంతో మంది రచయితలు, సహృదయులు, కుటుంబ సభ్యులు సమాచారం



అందించడం జరిగింది. ఒకవైపు బోధనా వృత్తి కొనసాగిస్తూనే వారాంతపు సెలవులు, ఐచ్ఛిక సెలవులు వాడుకుంటూ తెలుగు ప్రాంతాలన్నింటినీ తిరిగారు. ఈ ముఖచిత్రాలు సేకరణలో తల్లిదండ్రులకు పెద్ద అండగా నిలిచాడు వారి కుమారుడు సున్నపురాళ్ళ షణ్ముఖ. వీటి సేకరణకై దంపతులిద్దరూ జీతాన్ని ఖర్చుపెడితే ఎం. బి. ఏ చదివిన తను ఏకంగా బెంగళూరులో ఐదంకెల జీతాన్నిచ్చే ఉద్యోగాన్ని వదిలిపెట్టి వచ్చి తల్లిదండ్రుల ప్రయత్నంలో ప్రధాన భూమికగా నిలిచాడు.

**కొన్ని కన్నీళ్ళు - కొండంత సంతృప్తి :** బృహత్ కార్యాలన్నీ అవమానాలు, హేళనలతో మొదలై విజయవంతమైనవి. వీళ్ళను కూడా చాలామంది ‘ ఇది చేయడానికి మీరు ఎవరు? దీని వెనుక మీకు ఏ ఆర్థిక ప్రయోజనాలున్నాయి? “ అన్న మాటలతో నిరాశ పరిచారు. విజయవాడకు చెందిన ఒక ప్రముఖ రచయిత ‘ మీరిది చేయడానికి వీలు లేదు ’ అంటూ తనకు తెలిసిన వాళ్ళను సైతం సహకరించకుండా అడ్డు పడ్డాడు. ఇది వీరి ప్రయాణంలో కన్నీళ్లు తెప్పించే ఘటన. ‘ అందరూ ఉపాధ్యాయుల్లా మేము కూడా ఏదో పాఠం బోధిస్తూ, జీతం తీసుకుంటూ సుఖంగా ఉండొచ్చు కదా! ఇంత ప్రయాణం చేసి ఇలా మాటలు పడవలసిన అవసరం ఎందుకు వస్తుంది అని ఆవేదన కూడా చెందారు. అయినా మొక్కవోని దీక్షతో ఎటువంటి విమర్శలు లెక్కచేయకుండా ఐదు వందలకు పైగా ముఖచిత్రాలు సేకరించటం. ఈ సేకరణలో కొందరు రచయితల కుటుంబ సభ్యుల నుంచి పొందిన ఆదరాభిమానాలు వాళ్ల ప్రయత్నంలో ఎదురైన విమర్శలను అధిగమించేంతటి సంతృప్తినిచ్చింది.

మరి అలుపెరుగని ఈ తెలుగు భాషాభిమానుల లక్ష్యం ఏమిటి?

వచ్చేవారం.... చదువుదామా ??

## నెల్లూరు సిటీలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రోజున పార్టీలోకి భారీగా చేరికలు

( మొదటి పేజీ తరువాయి )

గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో 5 శాతం గా ఉండే తమ ఓట్ల శాతం నేడు 20 నుండి 25 శాతానికి మారిందంటే అది తమ నాయకులు పవన్ కళ్యాణ్ గారి ఆశయాల పట్ల, సిద్ధాంతాల పట్ల, ప్రజా సమస్యల మీద తమ చిత్తశుద్ధి పట్ల ప్రజలు చూపిస్తున్న నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో ఉంటామని, నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబంధించి 28 డివిజన్లలో బలమైన అభ్యర్థులను ఇప్పటికే గుర్తించామని, మిత్రపక్షం బీజేపీతో అవగాహనతో సిటీ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో ఉమ్మడి అభ్యర్థులతో పోటీ చేసి అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొని గెలుపు దిశగా పార్టీని పయనింపజేస్తామని తెలిపారు. జనసేన పార్టీ 7వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా నెల్లూరు సిటీ సండే మార్కెట్ ప్రాంతంలో గల నోవా బ్లడ్ బ్యాంక్ లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన “పవర్ రక్తదాన శిబిరం”లో పాల్గొని శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

## SKU యూనివర్సిటీలో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అనంతపురం ( జనస్వరం) : శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద జనసేన విద్యార్థి విభాగం యస్ కే యూనివర్సిటీ కార్యదర్శి మహేష్ మాలిశెట్టి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యదర్శి మహేష్ మాలిశెట్టి మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు జరిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జీరో బడ్జెట్ పాలిటిక్స్ ప్రజలలో మార్పు తీసుకొని రావడానికి కృషి చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి, వారితో బాటు నడిచిన, కార్యకర్తలకు మరియు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదములు .వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులు మరింత మంది పెరిగారు. అధికారం లోకి వచ్చాక సచివాలయం ఉద్యోగాలు తప్ప ఏ పోస్టులు భర్తీ చేయలేదు. కావున వెంటనే DSC, JL,DL మరియు యూనివర్సిటీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలు మరియు బ్యాక్ లాగ్, తదితర పోస్టులను వెంటనే భర్తీ చేయటానికి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాహుల్, సహాయ కార్యదర్శులు గురు, గణేష్, సభ్యులు సంతోష్, వినయ్, వంశీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అండా, దండా.. “జనసేన జెండా”.. పూసపాడులో అంగరంగ వైభవంగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం



పూసపాడు ( జనస్వరం ) : ప్రజలందరికీ అండా, దండా.. “జనసేనపార్టీ జెండా”..!! అని ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని జనసేనపార్టీ నాయకులు, వీరమహిళలు, గ్రామ పెద్దలు, జనసైనికులు, మెగాఫ్యామిలీ అభిమానులు పేర్కొన్నారు. జనసేనపార్టీ ఆవిర్భవించి 2021 మార్చి 14 వ తేదీ నాటికి ఏడు వసంతాలు పూర్తై ఎనిమిదో వసంతంలోకి అడుగు పెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని పూసపాడులో జనసైన్యం అంగరంగ వైభవంగా జనసేనజెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులచే 7 కేజీల భారీ కేక్ తో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నభూతో నభవిష్యతి అన్నరీతిలో చేపట్టారు. అలాగే అన్ని దానాల్లోకెల్లా మిక్కిలి శ్రేష్ఠమైన అన్నదానం కార్యక్రమం చేపట్టి 700 మందికి పైగా అన్నదానం చేశారు. అనంతరం పలువురు నాయకులు జనసేనాని పవన్ కళ్యాణ్ జనంకోసం జనసేనపార్టీని స్థాపించారని తెలిపారు. ఆయన ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న జనసైనికులందరూ తెలియజేయాలని, క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొలసాని లక్ష్మీ, శ్రీనివాసరావు మన్నెం శ్రీకాంత్ (ఎన్.ఆర్.ఐ), “స్వర్ణ” గ్రామం నుంచి చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో ఘనంగా జనసేన పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమాజంలో మార్పు కోసం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ఆసరా కోసం, యువతీ యువకులను విలువలతో కూడిన రాజకీయ నాయకులను చేయాలనే ముఖ్య ఉద్దేశంతో 7 ముఖ్య సిద్ధాంతాలతో “జనసేన పార్టీ” స్థాపించి గర్వంగా నేటితో 7 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జగ్గయ్యపేట బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి మక్కపేట గ్రామంలో జండా ఆవిష్కరణ మరియు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో కేవలం ప్రజా సమస్యలపై పోరాటం చేయుటం కోసం సామాన్యుడి గొంతై ప్రశ్నించుకోవటం కోసం పుట్టిన పార్టీ జనసేన అని, యువతి యువకుల బంగారు భవిష్యత్ కోసం తన సుఖాలను తన విలాసవంతమైన జీవితాన్ని విడిచి ప్రజా జీవితంలో అడుగుపెట్టిన మరో చే గువేర పవన్ కళ్యాణ్ గారు వారు తెలిపారు. 2014 లో పార్టీ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు అనేక ప్రజా సమస్యలపై పోరాడింది జనసేన పార్టీ అని, ఇతర పార్టీల్లో కేవలం కార్యకర్తలు మాత్రమే ఉంటారని, కానీ జనసేన పార్టీలో జనసైనికులు ఉంటారు, దేశ రక్షణ కోసం పోరాడేది సైనికులు అయితే ఈ జనసైనికులు ప్రజా సమస్యలపై అలుపెరగని సైనికుల్లా పోరాటాలు చేస్తుంటారు అని వారు తెలిపారు. ఇంత ఘనంగా ఈ ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించటానికి కారకులైన మక్కపేట యువ నాయకులు భాస్కర్ రావు, ప్రసాద్, ప్రవీణ్ మరియు గ్రామ జనసైనికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల నాయకులు తునికపాటి శివ, లింగాల జనసేన అభ్యర్థి రామయ్య, వీరమహిళలు శైలజ, ప్రియాంక, రవి, శివ, గోపాల్, త్రిశాంత్, నాగ, శ్రీరామ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు మండలలో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలో జనసేన పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమెరికా జనసేన ఎన్నారై యన్నం పృథ్వీ గారి సహకారంతో అందించిన ప్లేట్స్ గ్లాసు ల టీచర్ ప్రసాద్ గారు అంగనివాడీ స్కూల్ టీచర్ శాంతమ్మ గారు చేతుల మీదుగా చిన్నారులకు ప్లేట్స్ గ్లాసు లు చాక్లెట్ లు అందజేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. పంచాయితీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలంగా పుంజుకొందని, అలాగే మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఓట్ల శాతాన్ని పెంచుకొని మార్పుకు ప్రజలు శ్రీకారం చుట్టారన్నారు.

## సేవాకార్యక్రమాలు చేస్తున్న జనసైనికుడు రామకృష్ణ & టీమ్ కు దక్షిణ జిల్లా ఎస్పీ ప్రశంసలు



అవనిగడ్డ ( జనస్వరం ) : గత కొన్ని ఏళ్లుగా గుడివాడ పట్టణంలోని పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయాన్ని అందిస్తూ గుడివాడ పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకున్న గుడివాడ పట్టణ జనసైనికులు Rk మరియు టీం చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి కృష్ణా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రవీంద్ర బాబు గారు అభినందించి ఇంకా ముందు ముందు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయాలని తెలియజేసినారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ కృష్ణా జిల్లా ఎస్పీ గారు రవీంద్ర బాబు ని కలవడం చాలా ఆనందంగా ఉందని.. అలాగే గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు మరియు గుడివాడ పట్టణ అభివృద్ధికి తోడుగా ఉంటానని అన్నారు. ఈ ప్రశంసలు దక్కడానికి కారణం కేవలం జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అలాగే గుడివాడ పట్టణ అభివృద్ధికి జెండాలు అజెండాలు పక్కనబెట్టి మనమంతా కలిసి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఇంత అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర మహిళ తోట లక్ష్మి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ కరీం, నూనె అయ్యప్ప, సొంటి జగదీష్, మరియు ఆర్కె టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## తాడేపల్లి గూడెం నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



తాడేపల్లిగూడెం ( జనస్వరం ) : తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో రౌతు సోమరాజు యువర్స్ సోమశంకర్ ఆధ్వర్యంలో 18,19, వార్డులు నుండి జనసేన పార్టీలోకి భారీగా యువకులు చేరడం జరిగింది. బొలిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ యువత జనసేన పార్టీలోకి రావడం ఆనందదాయకమని, మార్పుకి సంకేతం అని అన్నారు. పార్టీలోకి చేరిన యువతకు జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## దేవులపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు




జంగారెడ్డిగూడెం ( జనస్వరం ) : పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పుట్లగట్లగుడెం గ్రామంలోని జనసేన పార్టీ జెండా వద్ద నుండి దేవులపల్లి గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రెడ్ క్రాస్ సంస్థ మరియు జనసేన పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన భారీ రక్తదాన శిబిరంలో 25 మందికి పైగా జనసైనికులు రక్తదానం చేశారు. గ్రామంలోని ఏలూరు రోడ్డులో గల శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీమతి డొక్కా సీతమ్మ గారి చలివేంద్రాన్ని జనసేన నాయకులు కరాటం కార్తీక్ చేతుల మీదుగా ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరాటం కార్తీక్ మాట్లాడుతూ గ్రామములో జనసైనికులు భారీగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, అలాగే వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా ప్రధాన రహదారిపై ఎంతో మంది ప్రయాణికులు ప్రజలకు చల్లటి నీరు అందించడం ద్వారా ఒక మంచి కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి జనసేన కార్యకర్తలతో పాటు మండల నాయకులు, పుట్లగట్లాగుడెం, లక్కవరం, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

## పిఠాపురంలో ఘనంగా జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పిఠాపురం ( జనస్వరం ) : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా (7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా) పిఠాపురం మండలం మల్లాం మరియు చిత్రాడ గ్రామంలో, ఉప్పాడ కొత్తపల్లి మండలం కొత్తపట్నం గ్రామంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి శేషుకుమారి గారి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా శేషుకుమారి గారు మాట్లాడుతూ కుల రహిత సమాజం, మత ప్రస్తావన లేని రాజకీయం, అందరికీ సమన్యాయం, మహిళా సాధికారత దిశగా జనసేన పార్టీ పాటుపడుతుందని డబ్బుతో సంబంధం లేని జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తున్న ఏకైక పార్టీ జనసేన" రాష్ట్రస్థాయి మొదలు పెట్టింది ఫస్ట్ జాయినింగ్ ఇచ్చింది ఒక పిఠాపురం నియోజవర్గం లో చిత్రాడ గ్రామం నుంచే అని ఫస్ట్ నుంచి కూడా జనసైనికులు ఎంతో పార్టీకి సేవలు అందిస్తూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు తీసుకెళ్తున్న సైనికులు అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదములు ఇలాగే భవిష్యత్తులో జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కృషి చెయ్యాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అర్జునరావు గారు zptc అభ్యర్థి పూట నానిబాబు, బిజెపి తేటకాయల శ్రీనివాసరావు దొడ్డి దుర్గ ప్రసాద్ పట్టా సిగటపు నారాయణరావు, బస్వా కృష్ణ, సూరడ శ్రీను, తేలు దొర, గాది గోపి, MPTC అభ్యర్థులు రసం శెట్టి కన్యాకరరావు, కందా చక్రధర్, పిల్లా దినేష్, స్వామి రెడ్డి సుబ్రమణ్యం, దూలపల్లి రత్నం జనసైనికులు యంగ్రపు శ్రీనివాస్, కోలా ప్రసాద్ గుంగ్ర దుర్గాప్రసాద్, పాటి రాంబాబు, జనసేన కార్యకర్తలు, మరియు పిఠాపురం నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని బాధితులకు అండగా జనసేన పార్టీ : జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు



శృంగవరపుకోట ( జనస్వరం ) : విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం తిమిడి గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు శ్రీ వబ్బిన సన్యాసి నాయుడు గారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న రైతులకు రోజుకి 30 రూపాయలు మాత్రమే వేతనం పడుతోంది అని, అలాగే పనులు చేస్తున్న వారికి మెడికల్ కిట్లు కానీ కనీస సౌకర్యాలు కానీ ఉండట్లేదు అని ఆందోళన చేశారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ నాయకులు సన్యాసి నాయుడు గారు మాట్లాడుతూ రోజుకి కనీస వేతనం 200 రూపాయలు వెయ్యాలని, అలాగే పనులు చేస్తున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకి రెండు రోజులలో న్యాయం జరగకపోతే MDO ఆఫీస్ ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఎమ్మిగనూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ 7 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర మహిళ సాధికారిక చైర్మన్ రేఖగౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు ఎమ్మిగనూరు పట్టణములోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలమైన 7 సిద్ధాంతాలతో ప్రజల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తూ మార్పుకోసం అడుగు ముందుకేసి నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ రాజకీయ అర్థాన్ని మారుస్తూ రాబోవు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని శక్తిగా ఎదగడం తథ్యమన్నారు. ఎన్నికలలో అత్యధికంగా యువతకు ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో ఒత్తిళ్లకు బెదరకుండా ప్రజా సమస్యల సాధన కోసం గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి పనిచేసే దమ్మున్న పార్టీ జనసేన అని గొప్పగా చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు రవిప్రకాష్, ఖాసీం సాహెబ్, వీరమహిళ పద్మావతి, పరశురాం, పాల్గొన్నారు.

**ప్రజా తీర్పును గౌరవిస్తాం :**

ఎమ్మిగనూరు మున్సిపాలిటీ వార్డుల్లో ఎన్ని అవాంతరాలు ఎదురైన జనసైనికులు ధైర్యంగా పోటీచేసి ప్రజాల్లోకెళ్లారని ప్రజలు ఇచ్చినా తీర్పును గౌరవిస్తూ ప్రజా సమస్యల సాధనకోసం కృషిచేస్తామని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గట్టిగా పోరాడుతామని తెలిపారు.

## కోవెలకుంట్లలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కర్నూలు ( జనస్వరం ) : బనగానపల్లె నియోజకవర్గం కోయిలకుంట్లలో జనసేన పార్టీ ఏడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక జనసేన కార్యాలయంలో జనసేన నాయకులు పత్తి సురేష్, గురప్ప, ఓబులేసు, కిట్టు, వేణు, డేవిడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. 2014 మార్చి 14న 'పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీని స్థాపించి సంప్రదాయ రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా జీరో బడ్జెట్ రాజకీయాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ఏడు సంవత్సరాల కాలంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే అధికారంలో ఉన్న తెలుగుదేశం, వైసిపి పార్టీలు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారిని అలాగే జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారని ఆయన అన్నిటినీ ప్రజల కోసం రాష్ట్ర సంక్షేమం కోసం రాష్ట్రంలో మార్పు కోసం ఓర్చుకుని మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించి ప్రజలకు ప్రత్యేకమైన పార్టీగా జనసేన నిలిచిందని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ నుండి ఒత్తిళ్లను ప్రభావాలను తట్టుకొని కోవెలకుంట్లలో దాదాపు 500 ఓట్లు అలాగే కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామంలో దాదాపు మూడు వందల ఓట్లు జనసేన పార్టీ సాధించి మార్పుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా జనసేన పార్టీని నమ్మి ఓట్లు వేసినందుకు వారికి కష్టసుఖాల్లో జనసేన పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర సంక్షేమం కోసం అభివృద్ధి కోసం జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## తెలంగాణ చర్లపల్లి డివిజన్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




తెలంగాణ ( జనస్వరం ) : చర్లపల్లి డివిజన్ లో జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ యువత ని ఓటర్లు గా కాకుండా మొట్టమొదటి సారి వారికి తగిన ప్రాధాన్యం కలిపించిన మొట్టమొదటి పార్టీ జనసేన అని అన్నారు. కుల ప్రస్తావన లేని మొట్టమొదట పార్టీ జనసేన అని అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భవించి ఏడు సంవత్సరాలు పూర్తి కావడం అందుకు సహకరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ కార్యకర్తలు అందరూ ఒక్కటై జనసేన రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె శివ కార్తీక్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు, డాక్టర్ స్వామి నాయుడు, రామకృష్ణ నాచారం డివిజన్ అధ్యక్షులు మరియు ఉప్పల్ నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### విశాఖ ఉక్కు అంశంపై అసెంబ్లీ తీర్మానం చేయాలి

కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారికి వినతిపత్రం ఇచ్చాం. ఢిల్లీ వెళ్లి మాట్లాడుదామంటే మాకు పార్లమెంటులో సభ్యులు లేరు. మీకు 22 మంది సభ్యులు ఉన్నారు. స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని వైసీపీ బలంగా ముందుకు తీసుకువెళ్లాలి. సమస్యను ఢిల్లీలోనే పరిష్కరించాలి. ఎండల్లో మాడిపోతున్న కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు, వారి కుటుంబాలకు జనసేన పార్టీ తరపున మేము అండగా ఉంటాం. మీరు ఒత్తిడి తీసుకురావాల్సింది వైసీపీపైనే. కార్పోరేషన్ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించిన వైసీపీపై ఒత్తిడి తీసుకురావాలని కార్మిక సంఘాలను కోరుతున్నాం.

**కొత్త నోటిఫికేషన్ ఇస్తే ఫలితాలు మరోలా ఉండేవి :**

మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ సాధించింది 32.5 శాతం ఓట్లు మాత్రమే. పోలయిన వాటిలో మిగిలిన ఓట్లను ప్రతిపక్షాలన్నీ పంచుకున్నాయి. అదే సమయంలో దాదాపు 35 శాతం పైగా ప్రజలు పోలింగ్ కి దూరంగా ఉన్నారు. దీన్ని వైసీపీ విజయంగా మేము చూడడం లేదు. అధికార పార్టీ ధనబలం, కండబలం దగ్గర నుంచి అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం, అభ్యర్ధులను బెదిరించడం, కిడ్నాపులు చేయడం వీటన్నింటి మధ్య పోలింగ్ జరిగింది. ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికల్లో ప్రభావవంతంగా పని చేసింది. మున్సిపాలిటీ ఎన్నికల విషయంలో మాత్రం అంత ధాటిగా పని చేయలేదు. క్షేత్ర స్థాయిలో మాకు అందుకు సంబంధించి సమాచారం ఉంది. పైగా పాత నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికలు జరిగాయి. కొత్త నోటిఫికేషన్ వచ్చి ఉంటే ఫలితాలు ఇలా ఉండేవి కాదు. దీని ప్రభావం భవిష్యత్తులో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చాలా బలంగా ఉంటుంది. ఖచ్చితంగా ప్రభుత్వానికి ఇబ్బంది పడే ఫలితాలు వస్తాయని గాఢంగా నమ్ముతున్నాం.

మున్సిపల్ ఎన్నికల్లో నగరపాలక సంస్థల్లోని 544 వార్డులకుగాను జనసేన పార్టీ 184 వార్డుల్లో పోటీ చేసింది. ఇందులో 14.86 శాతం ఓట్లను జనసేన కైవశం చేసుకుంది. మున్సిపాలిటీల్లో 1357 వార్డులకుగాను 239 వార్డుల్లో పోటీ చేసింది. వీటిలో 13.48 శాతం ఓట్లు జనసేన పార్టీ సాధించింది. అమలాపురంలో 36 శాతం, నర్సీపట్నంలో 41 శాతం, నరసాపురంలో 45 శాతం ఓట్లు సాధించింది. కండబలం, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపర్చడం, ప్రభుత్వమే బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలకు దిగింది. ఇలాంటి బెదిరింపుల మధ్య 25 సీట్లు గెలిచాం. ఎలాంటి డబ్బు, ప్రభావాలకు లొంగకుండా మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా మా పక్షాన నిలబడినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు. ఎన్నికల్లో జనసేన తరపున గెలిచిన వారికీ, పోటీలో నిలిచిన అభ్యర్థులందరికీ వీరాభినందనలు" తెలిపారు.

### జనసేన కార్యకర్తలపై హత్యాయత్నానికి పాల్పడినవారిపై కేసులు నమోదు చేయరా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పక్షాన నిలిచిన అభ్యర్థులు, పార్టీ శ్రేణులపై అధికార పార్టీ గూండాలు దాడులకు తెగబడి ప్రాణాలు హరించాలని చూడటం దుర్మార్గపు చర్య. అనంతపురం జిల్లా గోరంట్ల మండలంలో గుంటిపల్లి గ్రామంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటన వైసీపీ నాయకుల ఫ్యాక్షన్ నైజాన్ని తెలియచేస్తోంది.

పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ మద్దతుతో వార్డు సభ్యుడిగా పోటీ చేసిన శ్రీ నగేష్, ఆయన తరపున పోలింగ్ ఏజెంట్ గా ఉన్న శ్రీ మునీంద్రతోపాటు మరో జనసైనికుడు శ్రీ వేణుగోపాల్ లపై అక్కడి వైసీపీ నాయకులు మారణాయుధాలతో పాశవికంగా దాడి చేసి హత్యకు ప్రయత్నించారు. ఈ దుశ్చర్యపై పోలీసులను ఆశ్రయించినా కేసు నమోదు చేయకపోవడాన్ని అధికారుల బాధ్యతారాహిత్యం అనుకోవాలా... వారిపై అధికారపక్షం ఒత్తిళ్ళు పని చేశాయి అనుకోవాలా? జనసేన మద్దతుతో ఎన్నికల్లో నిలుచున్నందుకు ప్రాణాలు తీయాలనుకోవడం ఆటవిక సంస్కృతికి నిదర్శనం. తమకు ఎదురు ఎవరూ నిలబడకూడదు అనుకొంటే ఇక ఎన్నికలు ఎందుకు? పెత్తందారీ పోకడలతో వెళ్ళాలి అనుకొంటే మేము తప్పకుండా ప్రజాస్వామ్య రీతిలో... డా.అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ విలువల ప్రకారం పోరాటానికి సిద్ధమవుతాం.

వైసీపీ పాలనలో ఫ్యాక్షన్ పోకడలు రాష్ట్రమంతటా విస్తరించాయి. అమలాపురంలో మా పార్టీ నాయకులు శ్రీ లింగోలు పండుపై దాడికి దిగి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారు. అందుకు కారకులెవరో పోలీసులు నిగ్గు తేల్చాలి. అదే విధంగా నూజివీడులో అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు జనసైనికుడు శ్రీ మండలి రాజుపై దాడి చేశారు. అనంతరం పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేశారు. అన్ని చోట్లా తామే గెలిచాం అని చెప్పుకొంటున్న వైసీపీ నాయకులు - జనసేన నాయకులు, శ్రేణులపై దాడులకు తెగబడుతున్నారు అంటే వారి విజయంలో నిజాయతీ లేదని అర్థం అవుతోంది. బెదిరింపులకు పాల్పడి గెలిచిన వైసీపీలో అభద్రతాభావం పెరిగి ఈ విధమైన హింసకు దిగుతున్నారు. ఈ అధికారిక దుర్మార్గాలపై పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర డీజీపీ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ గూండాల ఒత్తిళ్లకు తలొగ్గి కేసులు నమోదు చేయని పక్షంలో జనసేన పార్టీ చట్టబద్ధంగా ముందుకు వెళ్తుంది అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

### దౌర్జన్యాలు... దాష్టీకాల నడుమ జనసేన అభ్యర్థులు చేసిన పోరాటం గొప్పది

విపరీతమైన దౌర్జన్యాలు, దాష్టీకాల మధ్య ఒక ఆశయాన్ని నమ్మి దాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి చాలా గుండె ధైర్యం కావాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంత మంది నిలబడ్డాం అన్న దానికంటే ఏ స్థాయిలో పోరాటం చేశామన్నది ముఖ్యమన్నారు. గుండె ధైర్యం ఉన్న మహిళలు, యువకులు బలంగా నిలబడి విజయం సాధించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం జనసేన పార్టీ తరపున కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పోరేటర్లు, కౌన్సిలర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున గెలుపొందిన, పోటీ చేసిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎదురైన అనుభవాలను అభ్యర్థుల ద్వారా తెలుసుకున్నారు.


అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఏడాది క్రితం ఇచ్చిన నోటిఫికేషన్ మీద ఎంతో ఒత్తిడుల మధ్య, దౌర్జన్యపూరిత వాతావరణంలో పోరాటం చేయడం, నిలబడడం చాలా గొప్ప విషయం. గుండె ధైర్యం ఉన్న ఆడపడుచులు, యువకులతో కూడిన బలమైన సమూహం నిలబడి సాధించింది. ఇలాంటి పరిస్థితుల్లో గెలుపు కంటే పోరాటం ముఖ్యం. పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లిన మీరంతా చాలా మందిలో స్ఫూర్తిని నింపారు. మైదుకూరు లాంటి ప్రాంతాల్లో ఎలాంటి ఒత్తిళ్ళు ఉంటాయో... అక్కడ నిలబడి ఒక వార్డు విజయం సాధించడం ఎంత కష్టమో నాకు తెలుసు. అలాంటి పరిస్థితులు ప్రత్యక్షంగా చూశాను. ఈ తరహా విపత్కర పరిస్థితులు ఇప్పుడు ప్రతి జిల్లాలోనూ ఉన్నాయి. ఇంతటి కష్టసాధ్యమైన సమయంలో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ప్రతి ఒక్కరికీ, పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులు. పార్టీ నుంచి మీకు అన్ని రకాలుగా సహాయసహకారాలు ఉంటాయి. ప్రతి సమాచారం మీకు అందుతుంది.

పార్టీ నిర్మాణం అన్నది ఓ సాహసోపేతమైన చర్య. ఒక సగటు మనిషి... అన్ని కులాలు బాగుండాలి.. అన్ని వర్గాలు బాగుండాలి అన్న లక్ష్యంతో ముందుకు వెళ్లడం ఎంతో కష్టం. దీనికి తోడు అధికారంలో ఉన్న వారు డబ్బులిచ్చి సమాజాన్ని పాడు చేస్తుంటే నిజాయతీపరులు నలిగిపోతున్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాలతోపాటు మధ్యతరగతి కూడా నలిగిపోతుండడాన్ని చూసి మీకు అండగా ఉండాలన్న లక్ష్యంతో ముందు వచ్చాను. డబ్బు, పలుకుబడి ఉన్న వారు మాత్రమే రాజకీయం చేయాలా? సామాన్యులు, అణగారిన వర్గాల వారు సైతం రాజకీయాలు చేయాలన్న ఆలోచన నన్ను పార్టీ స్థాపించేలా చేసింది. ఇప్పుడు మీరు చూపిన స్ఫూర్తితో పదింతల విశ్వాసంతో నేను మిమ్మల్ని ముందుకు తీసుకువెళ్తా. రాజకీయ పార్టీ నడపడం ఒక్కడి వల్ల అయ్యే పని కాదు. అంతా సమిష్టిగా కృషి చేయాలి. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఉంటాయి. తట్టుకుని ముందుకు వెళ్లకపోతే మార్పు సాధ్యపడదు. కొన్నిసార్లు పరిస్థితులు ఆశాజనకంగా కనబడకపోవచ్చు. నిరాశానిస్పృహలు ఆవహించినప్పుడే ఎదురొడ్డి నిలబడాలి. ఓపిక, సహనంతో ముందుకు వెళ్తే ఎలాంటి సవాళ్లను అయినా ఎదుర్కొని గెలుపొందగలం. అయితే దానికి సమయం పడుతుంది. అలాంటి సహనం మనలో ప్రతి ఒక్కరికీ అవసరం. మీరు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. ఆ కష్టాలన్నీ పడుతూ కూడా ఓ సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నందుకు అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ ప్రయాణం ఒక్క రోజుతో ఆగేది కాదు. నిరంతరంగా సాగేది.

స్థానిక ఎన్నికల్లో సహజంగా ప్రజలు అధికారంలో ఉన్న ప్రభుత్వ పక్షం వైపు మొగ్గు చూపుతారు. అవసరాల దృష్ట్యా అధికారంలో ఉన్నవారికే మద్దతు పలుకుతారు. ఈ గెలుపుని చూసి మొత్తం ప్రభుత్వం వైపు ఉంది అనుకోవద్దు. 30 శాతం మందికిపైగా అసలు ఎన్నికల్లో పాల్గొనలేదు. విపక్షాల మధ్య ఓటు చీలిపోయింది. తటస్థ ఓటరు కూడా ఉన్న ప్రభుత్వానికే మొగ్గు చూపుతారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గెలిచింది అన్న అంశం గురించి ఆలోచించ వద్దు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక తుపానుకు, సుడిగాలికీ ఎదురెళ్లి నిలబడి మీరు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం. నేను కోరుకున్న మార్పు వస్తుందా అన్న ఆలోచన వచ్చినప్పుడు ఇలాంటి విజయాలే ఎంతో ఉత్సాహాన్నిస్తాయి. ఇది చిన్న విజయం కాదు అతి పెద్ద విజయం. సుదీర్ఘ ప్రయాణం కూడా చిన్న అడుగుతోనే మొదలవుతుంది. పెడన, మచిలీపట్నం లాంటి చోట్ల ఒక్కో వార్డులో సాధించిన విజయం రాబోయే పెద్ద మార్పుకు సంకేతం. ఈ విజయం నాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. మున్సిపల్ కార్పోరేషన్లలో మనం పోటీ చేసిన వార్డుల్లో 14 శాతం ఓటు సాధించాం. మున్సిపాలిటీల్లో 13.4 శాతం ఓట్లు సాధించాం. ఓ పొలిటికల్ పార్టీగా చాలా బలంగా, స్థిరంగా ముందుకు వెళ్తున్నాం. ఈ గెలుపు రాబోయే విజయానికి సంకేతం" అన్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాజకీయ ప్రస్థానంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం సామాన్య విషయం కాదు. ప్రత్యర్థులు చేసే దుష్ప్రచారాన్ని, వ్యక్తిగత విమర్శలను తట్టుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీని ధైర్యంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. అంతా అదే స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్దాం. రాబోయే రెండు రోజులు గెలిచిన అభ్యర్థులంతా వ్యక్తిగత భద్రత పట్ల శ్రద్ధ వహించండి. జాగ్రత్తగా ఉండండి. పార్టీ ఆదేశాల మేరకు ముందుకు వెళ్లండి. ఎలాంటి ఇబ్బంది ఉన్నా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వండి. మేమంతా మీకు అండగా ఉంటాం. రాబోయే రోజుల్లో మీవంతు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అన్నారు.

( మిగతా పూర్తిగా చదవాలి అనుకుంటే వెబ్సైట్ సందర్శించి చదవగలరు )



## జనసైనిక్ పంచ్

నరేష్ ( జనసైనికుడు )

» జనసేన పార్టీ గెలుపు ఓటములతో పక్కన పెడితే.... ఒకరి విజయాన్ని, మరొకరి ఓటమిని శాసించగలదని ప్రతిసారి అర్థం అవుతోంది గతాన్ని ఒకసారి తిరిగేస్తే... జనసేన మద్దతు ఇచ్చిన, మద్దతు తీసుకున్న ఏ పార్టీ కూడా ఓటమిని చూడలేదు... ఈరోజు ఒకరి ఓటమిని శాసిస్తాం. రేపటి రోజు మా గెలుపుని తీసుకుంటాం..

## పెడన నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



పెడన ( జనస్వరం ) : అంతిమ విజయం ధర్మానిదే అని, అన్ని దారులు నిజాయితీ వైపే నడుస్తాయని పెద్దలు ఎప్పుడో చెప్పారని పెడన నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు. పెడన నియోజకవర్గంలో అన్ని వర్గాల చూపు జనసేన వైపు చూస్తున్నారు. పంచాయితీ ఎన్నికల తర్వాత ప్రతి గ్రామం నుండి వందలాదిమంది జనసేన లో చేరడం జరుగుతుంది. దీనికి ముఖ్య కారణం అతి సామాన్యులు, నిరుపేదలు, ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేని వ్యక్తులను సైతం ప్రజాప్రతినిధులుగా జనసేన పార్టీ తీర్చిదిద్దింది. ఆంధ్ర రాష్ట్రంలో ఎవరికి కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడే వ్యక్తి మా జనసేనాని అని అన్నారు. అలాంటి నీతి నిజాయితీ ఉన్న నాయకుడుతో కలిసి పని చేయటానికి అనేక మంది యువతీ యువకులు జనసేన పార్టీలో చేరుతున్నారు. ఆ వరుసలో ముందున్నది పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం మునిపిడీ గ్రామం నుండి జంగం మధు గారు, గంటా విజయ్ గారు, కటారి బాబు గారు, కటారి కృష్ణారావు గారు, కాంద్ర జోజి గారు, దాసరి శామ్యూల్ గారు తదితరులు భారీగా పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ బందరు పార్లమెంట్ ఇన్చార్జ్ బండ్రెడ్డి రామ్ గారు, పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు గారు, కుర్తి వెన్ను మండల జనసేన నాయకుడు కూనసాని నాగబాబుగారు, పంచకర్ల సురేష్ గారు, పుప్పాల సూర్యనారాయణ గారు, పిన్నింటి రాంబాబు గారు, పుప్పాల రంగారావుగారు, బుద్ధుని బాబి గారు, ఆదిశేషు గారు, పులగం శీను గారు, పెద్ది బాలాజీ గారు, రాంబాబు గారు, పెద్ద ఎత్తున జన సైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ గుండాల దాడి ప్రజా స్వామ్యానికే మాయని మచ్చ : కువైట్ జనసేన నాయకులు జిల్లేడు రోహన్



కువైట్ ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామంలో రాత్రి సమయంలో జనసైనికుడు అర్ధిల్లి అప్పలరాజు కుటుంబంపై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని కువైట్ జనసేన నాయకులు జిల్లేడు రోహన్ గారు అన్నారు. రాజకీయ కక్షలు నేపథ్యంలో ఇళ్లపై దాడి చేసి కొట్టడమే కాకుండా, కుటుంబ సభ్యులను బెదిరించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం అత్యంత హేయం. వైసీపీ కార్యకర్తల చర్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగులుతాయి. వైసీపీ కార్యకర్తల రౌడీయిజంపై శ్రీ అప్పలరాజు, వారి కుటుంబ సభ్యులు పరవాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు పెట్టినందుకు వైసిపి నాయకులు దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోయాయో అర్థమవుతుంది. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంత పాలనలో ఉన్నామా ? అన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో జనసేన పార్టీ తరుపున మున్సిపల్ ఎన్నికల పోరులో అత్యధికంగా జనసేన వీర మహిళలు



తూర్పు గోదావరి (జనస్వరం): తూర్పుగోదావరి జిల్లాలో ఎలక్షన్ జోరు ముగిసింది. మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి అధిక శాతం మహిళలకు రిజర్వేషన్లు దక్కడంతో జనసేన పార్టీ తరుపున కాకినాడ వీరమహిళా విభాగం తరుపున కాకినాడ మాజీ మేయర్, పార్టీ రాష్ట్ర లోకల్ బాడీ ఎలక్షన్ కమిటీ మెంబెర్ పోలసపల్లి సరోజ, జిల్లా వీరమహిళలతో కలిసి బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసిన సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, అమలాపురంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ అధికార పార్టీ ఇతర పార్టీలు ఎన్నో ఒత్తిళ్లు కలిగించినా ఎదుర్కొని నిల్చున్న మహిళా అభ్యర్థులను అభినందించారు. రోజు వారి ప్రచారాల్లో వీరమహిళలు అందరూ ప్రచారాలు చేస్తూ సహకారాలు అందిస్తూ తమదైన శైలిలో ఎన్నికల పర్వాన్ని ముందుకు నడిపిస్తూ అలాగే 80 సంవత్సరాల వృద్ధురాలు పోటీలో నిల్చున్నారు అంటే అది తమ అధినేత పవన్ కళ్యాణ్ నింపిన స్ఫూర్తితోనే సాధ్యం అని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధి జనసేనతోనే సాధ్యం : జనసేన నాయకులు ముకరం చాంద్



గుంటూరు ( జనస్వరం ) : పేదలకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ ఉంటుందని జనసేన గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ ముకరంచాంద్ తెలిపారు. ఆదివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సానిక మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జనసేన పార్టీ సేవలు చాలా ముఖ్యమని అందుకు జనసేన అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ ఆవిర్భవించి ఏడు సంవత్సరాలు పూర్తి కావడం అందుకు సహకరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు పార్టీ కార్యకర్తలు అందరూ ఒక్కటై జనసేన రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలాగానే వైకాపా ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. జనసేన మండల నాయకుడు మచ్చ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి యువకులకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు అలాగే రానున్న ఎన్నికల్లో గ్లాస్ గుర్తుకు ఓటేస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు ఓబులేసు, ఉపాధ్యక్షురాలు రెడ్డి రాణి, జనసేన నాయకులు శ్రీనివాసులు, మచ్చ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దోహా ఖతర్ లో ఘనంగా జనసేన పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవం



ఖతర్ ( జనస్వరం ) : ఖతర్ దేశం లో గల్ఫ్ సేన జనసేన ఆధ్వర్యంలో ఘనంగా 7వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మేడిది గారు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించిన జనసేన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఎంతో సంతోషాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందని, ఇది ఆరంభం అని మున్సిపల్ ఎన్నికల్లో సైతం జనసేన ప్రభంజనం ఉంటుందన్నారు. మార్పు ప్రారంభం అయిందని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు జన సేనాని పవన్ కళ్యాణ్ గారి వెంట నడువడానికి సిద్ధంగా ఉన్నారనడానికి ఈ ఎన్నికల ద్వారా రుజువు అయిందన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వం ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి ని గాలికి వదిలేసి కేవలం తమ రాజకీయ లబ్ధి కోసం ,కేసులో మాఫీకై కేంద్ర ప్రభుత్వం తో కుమ్మక్కై విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేస్తున్నారని, జనసేన దీనికి వ్యతిరేకంగా పోరాడుతుందని ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో ఈ విషయంపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl